టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్

అంతర్జాతీయ సమాచారపత్రం

నూతన యెరూషలేము ప్రపంచవ్యాప్త సంఘములు

పాస్టర్ టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 21500






పాస్టర్ టోనీ అలామో ఫోటో - 1985

# మృగము యొక్క ముద్రను అంగీకరించకండి

**టోనీ అలామో**

**నీవు సాతానుని ఏక-భూలోక ప్రభుత్వం యొక్క విధానాలలో జీవిస్తున్నట్లైతే, అప్పుడు నీవు అంత్యక్రీస్తు సంఘంలో ఒక సభ్యునిగా గుర్తించబడి, మృగము పోలికను కలిగి ఉంటావు. అదే విధంగా నీవు క్రీస్తు వలె జీవితం కలిగియున్నట్లైతే అప్పుడు నీవు క్రీస్తుని సంఘపు సభ్యులలో ఒకనిగా గుర్తించబడి ఆయన పోలికను కలిగి ఉంటావు.**[1]

మనమందరము దేవుని స్వరూపమందు ఆయన పోలికగా సృజించబడ్డాము, కానీ త్రిత్వములోని ఒకరైన యేసుక్రీస్తుని మాత్రమే చూడగలము.[2] తండ్రియైన దేవుడు ఆత్మ స్వరూపుడు, కనుక ఆయనను ఆరాధించువారు వారి ఆత్మతో మరియు దేవుని వాక్యమైయున్న సత్యముతో ఆయనను ఆరాధించవలెను, ఆ వాక్యము క్రీస్తే (యోహాను 1:1, 4:23-24). నీవు తండ్రియైన దేవుని చూడలేవు, ఎందుకంటే ఆయన ఆత్మయైయున్నాడు (యోహాను 4:24), కాని అనేకులు క్రీస్తును చూశారు.[3] మనమందరం ఆయన స్వరూపమందు మరియు ఆయన పోలికగా సృజించబడ్డాము (ఆదికాండము 1:26, 5:1), అయితే ఆయన తండ్రి సారూప్యంలో ఉన్నాడు (కొలొస్సయులకు 1:13-15, హెబ్రీయులకు 1:1-3).[4]

క్రీస్తుకు దూరంగా లేక క్రీస్తు లేకుండా ఎందరైతే జీవిస్తున్నారో వారందరు మృగము యొక్క సభ్యులుగా గుర్తించబడతారు. అయితే మృగము అంటే ఏమిటి?[5] దానితోపాటు ఇతర మృగములను గూర్చిన అంశాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఏమిటి? ఎందుకంటే ఒకవేళ మనం ఈ మృగము యొక్క సభ్యులముగా ఉన్నా లేక దాని ముద్రను లేక దాని పేరైనను లేక సంఖ్యయైనను అంగీకరించియున్నా లేక దానిని ఆరాధించినా లేక దానికి సేవకుడిగా మారినా, మనం నిత్యం కాలుచున్న అగ్నిగుండంలో నిత్యత్వాన్ని అనుభవించాల్సి ఉంటుంది! (ప్రకటన 14:9-11).

ప్రకటన గ్రంథం చాలా వరకు సంకేతాలతో కూడియున్నది అయితే కొంతవరకు అక్షరార్థమైనది కూడా. పరిశుద్ధ గ్రంథాన్ని ఒకసారి ఆత్మీయంగా చదివినట్లైతే, ఈ పుస్తకం చాలావరకు గ్రహింపశక్యమైనదని నీవు గమనిస్తావు. 17వ అధ్యాయం రెండు మృగములతో పోల్చబడిన రెండు రాజ్యములను గూర్చిన అంశాలను తెలియజేస్తుంది. ఈ రెండు మృగాలు ఒకటే, ఐతే ప్రధానంగా సాతానుని రెండవ మృగము యొక్క రాజ్యము తన సాతానీయ అధికారాన్ని భూలోకవాసులను మోసగించుటకు, నాశనం చేయుటకు, చంపుటకు, దొంగిలించుటకు, దేవుని దూషించుటకు మరియు దేవునితో సంబంధం కలిగిన అన్నిటిని దూషించుటకు భూలోక అధికారానికి (భూలోక ప్రభుత్వము) యిస్తుంది.[6] నీవు ఏ విధంగానైనా సాతానుని మృగము పాలిభాగస్తుడవై, నీకు నీవుగా సాతానుతో ఐక్యత కలిగి దేవుని పరిశుద్ధాత్మను దూషించి పాపం చేసిన యెడల, నీకు ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ కలుగదు (మత్తయి 12:31-32).

దేవుని కోపాగ్నితో నిండిన రెండవ ఏడు తెగుళ్ళ యొక్క ఏడు పాత్రలను ఏడుగురు దేవదూతలు చేతపట్టుకొనియున్నారు (ప్రకటన 15:5-8). వీళ్ళు వాటిని భూమిమీద వంపుతారు (ప్రకటన 16వ అధ్యాయం). ఈ తెగుళ్ళు దేవుని వద్దనుండి వచ్చినవి, భూమిపై నివసించు చెడ్డవారికి ఇవి ఇవ్వబడెను, ఎందుకంటే వీరు సాతాను రాజ్యముతోను, మృగము యొక్క భూలోక రాజ్యము అనగా సాతాను ఆత్మతోను ఐక్యత కలిగియున్నారు. దేవుని వాక్యమనే పరిశుద్ధ గ్రంథమును చదువుట ద్వారా ఈ సత్యాలను ఎవరైనా చాలా సులువుగా గ్రహించగలుగుతారు.

ప్రకటన 17:1-2 ప్రకారం, "మరియు ఏడు పాత్రలను పట్టుకొనియున్న ఏడుగురు దేవదూతలలో ఒకడువచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను (అపొస్తలుడైన యోహాను), 'నీవిక్కడికి రమ్ము, విస్తార జలముల (అనేక రాజ్యముల) మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనపర్చెదను, భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి (అది రెండు వర్గాలుగా ఉన్న వాటికన్ రోమన్ క్యాథలిక్ రాజకీయ వ్యవస్థ. ఒకటి అధిక భ్రష్టత్వం కలిగిన రాజకీయ వ్యవస్థ, మరొకటి మతానికి సంబంధమైనదని చెప్పుకుంటుంది కాని అది బైబిలు ప్రకారం కానిది), భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి.

(తరువాయి 2వ పేజీలో)

**1** రోమీయులకు 6:3-9, 7:4, 8:9-17, 29, 12:1-8, 1 కొరింథీయులకు 12:12-14, 2 కొరింథీయులకు 5:17-21, గలతీయులకు 2:20, కొలొస్సయులకు 3:9-11 **2** ఆదికాండము 1:26-27, 5:1, 9:6, 1 కొరింథీయులకు 11:7 **3** ఆదికాండము 3:8, 12:7, 14:18-20, 16:8-13, 17:1, 18వ అధ్యాయము, 26:1-2, 24, 32:24-30, 35:6-15, నిర్గమకాండము 3:1-10, 6:2-3, 19:17-24, 24:1-2, 9-13, ద్వితియోపదేశకాండము 31:14-15, యెహోషువ 5:13-15, న్యాయాధిపతులు 6:11-23, 13:3, 1 రాజులు 3:5, 9:1-2, 11:9 **4** యోహాను 12:44-45, 14:6-11, రోమీయులకు 8:29, 1 కొరింథీయులకు 11:7, 2 కొరింథీయులకు 3:18, 4:3-7, ఎఫెసీయులకు 4:22-24, కొలొస్సయులకు 1:12-15, 3:9-11, హెబ్రీయులకు 1:1-3, 7:1-3 **5** దానియేలు 2:40-44, 7:1-11, 15-27, 2 థెస్సలొనీకయులకు 2:3-12, ప్రకటన 12:3, 15-17, 13వ అధ్యాయము, 14:9-11, 16:1-2, 10-11, 13-14, 17వ అధ్యాయము, 18, 19:11-20, 20:4-10 **6** ప్రకటన 13వ అధ్యాయము

# మృగము యొక్క ముద్రను అంగీకరించకండి

(1వ పేజీ నుండి)

(రాజకీయ సవ్యతను బోధించే సిద్ధాంతాలు మరియు అన్ని రకాల పాపాలకు ప్రజలను ప్రోత్సహించే సిద్ధాంతాలు.)'" ఇదే సాతాను. వారి పాపపు మత్తులో బలహీనులై ఉండకుండా వారిని రక్షింపబడేటట్లు చేసి ఆత్మీయంగా బలోపేతం చేయగలిగే దేవుని శక్తివంతమైన వాక్యమైన బైబిల్ నుండి సాతాను వేరుచేసింది కావున వారు సాతాను అవినీతిమయ పాపపు మోసాల చేత మత్తులై ఉన్నారు. ఆమె (వాటికన్) 'యజబేలు' మరియు 'నికోలాయితులు', ఆమె పశ్చాత్తాపపడదు.[7]

"కనుక అప్పుడతడు (క్రీస్తు) ఆత్మవశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోగా దేవదూషణ నామములతో నిండుకొని, ఏడు తలలును పది కొమ్ములును గల ఎఱ్ఱని మృగముమీద కూర్చుండిన యొక స్త్రీని చూచితిని" (ప్రకటన 17:3). ఏడు తలలు రోమ్ యొక్క ఏడు పర్వతాలకు సాదృశ్యంగా ఉన్నవి (ప్రకటన 17:9), మరియు పది కొమ్ములు వ్యభిచరించడానికి మహావేశ్యతో తమను తాము ఐక్యపరుచుకున్న పది ఐరోపా దేశాలకు సాదృశ్యంగా ఉన్నవి. (రోమ్ యొక్క వేశ్య అయిన వాటికన్ అధిపతిగా ఉన్న ప్రపంచపు అబద్ధ మతములు.)[8]

"మరియు ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్రకార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తనచేత పట్టుకొనియుండెను (దేవునికి అవిధేయత చూపడం, మరియు ప్రతి విధమైన పాపం). మరియు దాని నొసట దాని పేరు ఈలాగు వ్రాయబడియుండెను: మర్మము, వేశ్యలకును భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను" (ప్రకటన 17:4-5).

"మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసు యొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లియుండుట చూచితిని (దేనిచేత రోమ్‌కు అపకీర్తి వచ్చిందో దాని వలన ఇప్పటికీ కొన్ని వందల సంవత్సరాలుగా అపకీర్తిని కలిగియుంది). మరియు నేను దాని చూచి బహుగా ఆశ్చర్యపడగా ఆ దూత నాతో ఇట్లనెను, 'నీవేల ఆశ్చర్యపడితివి? యీ స్త్రీనిగూర్చిన మర్మమును, ఏడు తలలును పది కొమ్ములును గలిగి దానిని మోయుచున్న క్రూరమృగమునుగూర్చిన మర్మమును నేను నీకు తెలిపెదను'" (ప్రకటన 17:6-7).

వాటికన్ ఒక వేశ్య; దానిని మోయుచున్న మృగము ఏక-ప్రపంచ ప్రభుత్వము. ఈ ప్రభుత్వము వాటికన్ చేత నియంత్రించబడుతుంది మరియు వాటికన్ సాతాను ఆత్మ చేత నియంత్రించబడుతుంది (ప్రకటన 13:2-4). ఒకడు గుర్రపు స్వారీ చేసినట్లుగా వేశ్య మృగముపై స్వారీ చేస్తుంది. వేశ్య, సాతాను ఆత్మ ద్వారా, ఏమిచేయాలి ఎక్కడికి వెళ్ళాలి అనే విషయాన్ని ప్రభుత్వానికి చెప్తుంది. మృగము వేశ్యకు లోబడుతుంది, మరియు చంపమని వేశ్య చెప్పగానే మృగము చంపుతుంది. వేశ్య పాపాన్ని ప్రేరేపించే చట్టాలను అమలుచేయమని మృగానికి ఆజ్ఞాపించగానే, మృగము యొక్క ప్రభుత్వము అన్ని రకాలైన పాపపు క్రియలను అనగా స్వలింగ సంపర్కం, గర్భస్రావం, అశ్లీలత, హత్య, యుద్ధాలు, రాజకీయాలు, బ్యాంకింగ్, అన్నిరకాలైన అణచివేత, అవినీతి మరియు నియంత్రణ లాంటివి అమలుచేయడం సంభవిస్తుంది.

ఒబామ ఒక ఆటబొమ్మ, అతడు యుక్తిపరుడు కాడు, అతనికి చెప్పబడిందే అతను చేస్తున్నాడు. అధ్యక్షులందరు వాటికన్ యొక్క సాతాను సంబంధ ప్రపంచ ప్రభుత్వం చేతిలో కేవలం ఆటబొమ్మలు. ప్రపంచ సమస్యల నిమిత్తం టాక్ షో వ్యాఖ్యాతలు బుష్ లేక ఒబామను నిందించినప్పుడు వాటికన్ దానిని ఇష్టపడుతుంది. 'ఇల్లుమినాటి' (Illuminati) అనే అబద్ధపు సంస్థ మరియు దాని అనుబంధ సంస్థలు అయిన జాన్ బిర్చ్ సొసైటీ (John Birch Society) యింకా అన్ని అబద్ధపు మతాలు దీనంతటికీ కారణం కేవలం వాటికన్ అని ప్రజలకు అర్థం కాకుండా చేసే పొగ తెరలు మాత్రమే. వాటికన్ ఒక నిందారహిత

7 ప్రకటన 2:15-16, 18-23 8 దానియేలు 7:7, 19-25, 8:23-26, 11:21-41, ప్రకటన 12:3, 13:1, 17వ అధ్యాయము, 18:3, 9

## బురింది

(ఫ్రెంచి భాషనుండి అనువదించబడింది)

మన ప్రియ ప్రభువు, రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు. పాస్టర్ అలామో, మీ ద్వారా దేవుడు మనకు అనుగ్రహించిన బహుమానాన్ని మేము ఎన్నటికి మరచిపోము. మా దేశంలో ఎవరికైతే "ది పోప్స్ సీక్రెట్స్" అను శీర్షికగల ప్రచురణ నేను ఇచ్చానో ఆయన మా బురింది దేశానికి చెందిన ఒక పోలీసు జనరల్. ఆయన ఆ ప్రచురణ చదివి "ఇది ఎంతో స్పష్టతతో కూడిన సత్యం" అని ధృవపరుస్తున్నారు.

దేవుడు మిమ్మును ఎల్లప్పుడు కాపాడును గాక మరియు పాస్టర్ అలామో గారిని నిత్యం భద్రపరచును గాక.

ప్రత్యుత్తరాన్ని ఆశిస్తూ,
దేవుడు మిమ్మును దీవించునుగాక
మెథోడి క్వింజరా
బుజంబురా, బురింది

## కాలిఫోర్నియా

అలామో చర్చి,

మునుపటి అనేక న్యూస్ లెటర్ల నిమిత్తం మీకు ధన్యవాదములు. నాకు ఇంకా అనేక న్యూస్ లెటర్లు అవసరమవుతాయి. దయచేసి స్పానిష్ భాష న్యూస్ లెటర్లను అందులో చేర్చండి. పాస్టర్ అలామో గారికి దేవుడు అనుగ్రహించిన సందేశాలను తెలుసుకొనుటకు దేవుడు తనకు అనుగ్రహించిన ఆయన క్రొత్త రచనలను చదువుటకు ఎల్లప్పుడు ఆసక్తి కనబరుస్తాను!

మత్తయి 24:9 ప్రకారం, "మీరు నా నామము నిమిత్తము సకల జనములచేత ద్వేషింపబడుదురు!" వారు క్రైస్తవులను సజీవదహనం చేస్తున్నారు మరియు ఈజిప్టులో వారి తలలు నరికివేస్తున్నారు! ఆఫ్రికాలోని ఒక కళాశాలలో సుమారు 147 మంది క్రైస్తవులను తుపాకితో కాల్చి చంపారు! ఒకవేళ వారు ఖురాన్ చెప్పనట్లైతే వారిని కాల్చి చంపుతున్నారు! కేవలం ముస్లింలను మాత్రమే చంపకుండా విడిచిపెడుతున్నారు! వారు దేవుని ప్రవక్తయైన పాస్టర్ అలామోపై తప్పుడు అభియోగాలు మోపి సుమారు 175 సంవత్సరాలు ఖైదులోకి నెట్టివేశారు! నిజమైన ద్వేషులు ఎవరై ఉంటారో క్రైస్తవులమైన మనం చూస్తాము మరియు అది వాటికన్ అయి ఉంటుందని పాస్టర్ అలామో తెలియజేస్తున్నారు.

కేవలం ఇది వేదనకు ప్రారంభ దశగా పరిశుద్ధ గ్రంథం తెలియజేస్తుంది (మత్తయి 24:8). ఇది రాను రాను ప్రబలమౌతుంది. ప్రియ సహోదరీ సహోదరుడా, ఈ ద్వేషాన్ని ఖండించే క్రొత్త చట్టాలు నిజమైన క్రైస్తవులపై మాత్రమే ప్రయోగించబడతాయని ఇదివరకే మీకు తెలుసు. ప్రభువునందు కొనసాగుడి. మీరు ప్రభువుచేత ఎన్నుకోబడిన జనులు.

అలామో సంఘం చేసేదంతా ఏమిటంటే ప్రభువు కొరకు క్రొత్త ఆత్మలను సంపాదించడం కోసం ప్రయాసపడటమే, ఇందునిమిత్తం వారు భయంకరమైన శ్రమలను అనుభవిస్తారు! మీరు ఆ శ్రమలన్నింటినీ ఎదుర్కొని నిలబడుతున్నారు కనుక దేవుని నిజమైన సంఘమైయున్నారని నేను ఎరుగుదును. ఒకవేళ ప్రాణం అర్పించవలసి వచ్చినా లేక జీవితకాల కారాగారంలోనికి వెళ్ళవలసి వచ్చినా మీరు ఇక ఎన్నడూ వెనుదిరగరు, పాస్టర్ అలామో చెప్పినట్లుగా, "ఒకదినం సువార్త నిమిత్తం నేను ఖచ్చితంగా చంపబడతానని నేను ఎరుగుదును". ఐతే మిమ్మును సాతాను (వాటికన్) పెట్టిన శ్రమలను వేదనలన్నింటినీ మీరు సహించారు కనుక పాస్టర్ అలామో మరియు సంఘమా, పరమందు మీఫలం అధికమౌతుంది. "ప్రభువైన యేసు క్రీస్తు పోలికగా ఎందరైతే జీవిస్తారో వారందరు శ్రమపడవలసి వస్తుంది."

ఇంకా అధికంగా మీ రచనల కొరకు ఎదురుచూస్తున్నాను. దేవుడు దీవించును గాక.

ప్రభునందు ప్రియ సహోదరుడు,
డబ్ల్యూ. డి.
కాస్టేయిక్, కాలిఫోర్నియా

స్వచ్ఛమైన చిత్రాన్ని ప్రదర్శించాలని కోరుకుంటుంది మరియు వాటికన్ వేశ్య ఇవన్నీ చేయడానికి ఈ పరధ్యానాలన్నీ తోడ్పడతాయి.

"'నీవు చూచిన ఆ మృగము ఉండెను (ఒకప్పుడు) గాని, యిప్పుడు లేదు (రోమ్ పడిపోయినప్పుడు); అయితే అది అగాధ పాతాళమునుండి పైకి వచ్చును (ఇది సాతాను యొక్క ఆత్మ, ఇది ప్రపంచ ప్రభుత్వాలు, అబద్ధ మతాలు మరియు మీడియాపై సాతాను అధికారంతో వాటికన్ సంక్రమింపజేస్తుంది), మరియు నాశనంవైపు వెళుతుంది (దుష్ట పాపం). మరియు భూనివాసులలో జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగముండెను ఆ తర్వాత అదృశ్యమై మరలా మనుగడలోనికి వచ్చిందన్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు (అది రోమ్ కెనాన్ రహస్య రాజకీయ ప్రభుత్వం, కాని మొదటి [రోమన్ సామ్రాజ్యం] కంటే అధికంగా రెండవ మృగము [వాటికన్ చే నియంత్రించబడే ప్రపంచ ప్రభుత్వం] ద్వారా సాతాను శక్తి అధికంగా ఇవ్వడం జరుగుతుంది)'" (ప్రకటన 17:8).

"'ఇందులో జ్ఞానముగల మనస్సు కనబడును. ఆ ఏడు తలలు ఆ స్త్రీ కూర్చున్న ఏడు కొండలు (ఇది రోమ్ నగరం, ఏడు కొండలు గల పట్టణం). అందులో ఏడుగురు రాజులు ఉన్నారు అయిదుగురు కూలిపోయిరి, ఒకడున్నాడు, కడమవాడు ఇంకను రాలేదు, వచ్చినప్పుడు అతడు కొంచెము కాలముండవలెను. ఉండినదియు ఇప్పుడు లేనిదియునైన యీ క్రూరమృగము ఆ ఏడుగురితో పాటు ఒకడునైయుండి, తానే యెనిమిదవ రాజగుచు నాశనమునకు పోవును. నీవు చూచిన ఆ పది కొమ్ములు పదిమంది రాజులు. వారిదివరకు రాజ్యమును పొందలేదు గాని యొకగడియ క్రూరమృగముతోకూడ రాజులవలె అధికారము పొందుదురు. వీరు ఏకాభిప్రాయముగలవారై తమ బలమును అధికారమును ఆ మృగమునకు అప్పగింతురు. వీరు గొఱ్ఱెపిల్ల (యేసు) తో, యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నందున ఆయన ఆ రాజులను జయించును, తనతోకూడ ఉండినవారు పిలువబడినవారు, యేర్పరచబడినవారు, నమ్మకమైనవారు'" (ప్రకటన 17:9-14).

"ఆ దూత నాతో ఇట్లనెను, 'నీవు చూచిన వేశ్య కూర్చునియున్న జలములు ప్రజలను, జనసమూహములను, జాతులు, ఆయా భాషలు మాటలాడువారిని (ప్రపంచం) సూచిస్తుంది. నీవు ఆ మృగముపై యున్న పది కొమ్ములను (పదిమంది రాజులు) చూచితివే, వారు ఆ వేశ్యను (వాటికన్) ద్వేషించి, దానిని దిక్కు లేనిదానిగాను దిగంబరిగాను చేసి, దాని మాంసము భక్షించి అగ్నిచేత దానిని బొత్తిగా కాల్చివేతురు. దేవుని మాటలు నెరవేరువరకు వారు ఏకాభిప్రాయముగలవారై తమ రాజ్యమును ఆ మృగమునకు అప్పగించుటవలన తన సంకల్పము కొనసాగించునట్లు దేవుడు వారికి బుద్ధి పుట్టించెను. మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహాపట్టణమే (రోమ్)'" (ప్రకటన 17:15-18).

ఒక వ్యక్తిలోకి సాతాను ఆత్మ ప్రవేశించినప్పుడు, అతను సాతాను సంబంధమైన జీవితం కలిగి సాతాను మరియు దురాత్మలు నడిపించిన విధంగా నడుస్తాడు, దురాత్మలు ఈ వ్యక్తి యొక్క అధికారాన్ని సాతాను యొక్క అధికారంగా మృగానికి ఇస్తాయి, అప్పుడు ఈ వ్యక్తులు మృగము యొక్క ప్రతిరూపంగా మారిపోతారు. అప్పుడు మృగము యొక్క ప్రతిమ మాట్లాడడానికి అధికారం పొందుకుంటుంది మరియు మృగము యొక్క ప్రతిరూపంగా మారిన ఈ వ్యక్తులు మృగము యొక్క ప్రతిమకు నమస్కరించని (సేవించని) వారిని చంపునట్లుగా మృగము ప్రభుత్వానికి సహకారముగా తయారవుతారు (ప్రకటన 13:15).

"కాగా కొద్దివారుగాని గొప్పవారుగాని, ధనికులుగాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులుగాని, అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును, కాగా అందరును తమ కుడిచేతిమీదనైనను తమ నొసటియందైనను ముద్ర వేయించుకొనునట్లును, ఆ ముద్ర, అనగా ఆ మృగము పేరైనను దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయ విక్రయములు చేయుటకు మరి యెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది" (ప్రకటన 13:16-17). ముద్ర వేయించుకోకండి! మీరు ముద్రవేయించుకున్నట్లయితే సాతాను, వాడి దూతలు మరియు వాడిని అనుసరిస్తూ ముద్రను వేయించుకునే అందరితో పాటుగా మీరు కూడా మీ నిత్యత్వాన్ని అగ్ని గుండములో గడుపుతారు (ప్రకటన 14:9-11).

(తరువాయి 4వ పేజీలో)

## మెక్సికో

(స్పానిష్ నుండి అనువదించబడింది)

దయచేసి నా హార్థిక శుభాభివందనములను స్వీకరించండి. మీరు మంచి ఆరోగ్యాన్ని అనుభవిస్తూ యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము మరియు సహవాసాన్ని కలిగియుండటానికి దేవుని ఆత్మీయ ఆశీర్వాదములను పొందుకుంటారని ఆశిస్తున్నాను, ఆమెన్.

వీలు కల్పించుకొని మీ రచనలను మరియు బైబిళ్ళను మాకు పంపించినందులకు ప్రభువునందు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అవి మా ఆత్మీయ పురోగతికి ఎంతో సహకరిస్తూ ఆత్మీయంగా నూతనపరచబడటంలో మరియు దేవునికి ఇష్టమైన నడవడిని కలిగియుండటానికి మమ్మును నడిపిస్తాయి.

ధన్యవాదములు.

గిల్బర్టో అర్బనో దురాంగో, మెక్సికో

## కెన్యా

క్రీస్తునందు ప్రియమైన సహోదరీ సహోదరులారా,

టోనీ అలామో మరియు ఆయనతో కలిసి పనిచేస్తున్న వారందరికి శుభాభివందనములు. మహోన్నతుడైన దేవుని నామములో మీరు మరియు మీ పరిచర్య వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. మీరు పంపించిన పుస్తకములు మరియు రచనలు మాకు చేరినవని తెలియజేస్తున్నాను. దేవుని రాజ్యమును గూర్చిన సత్య సువార్తను అనేకులకు చేరవేయుట ద్వారా ఆత్మలను రక్షించుటకు మీ సాహిత్యం ఇంకనూ ఎంతగానో ఉపయోగపడుతుంది.

నా ప్రియమైన కాపరీ, మీ రచనలు ఎల్లప్పుడు ప్రజలు తమ పాపములను విడిచి ప్రభువైన యేసుక్రీస్తు మార్గాన్ని ఎంచుకొనుటకు ఎంతో ప్రోత్సాహకారిగా ఉంటున్నాయని తెలియజేయడానికి సంతోషిస్తాను.

మా ప్రియమైన కాపరి టోనీ అలామో మరియు ప్రార్థన అభ్యర్ధన తెలిపిన వారిగూర్చి ఎల్లప్పుడు ప్రభువు వద్ద మొరపెడుతున్నాము. క్రీస్తులో సమస్తము సాధ్యమనే విషయం మనం ఎరుగుదుము. ఇంకా అధికంగా మీ రచనలను కోరుతున్నాము. మా పరిచర్యనందు కేవలం ఒక ఆంగ్లభాషా బైబిలు మాత్రమే లభ్యమవుతుంది, అంతేగాక మా సంఘంలో అనేకమంది సభ్యులు వృద్ధులుగా ఉన్నారు. వారు ఆంగ్లభాషా పరిజ్ఞానం ఏమాత్రం కలిగినవారు కారు. దేవుని సేవను ఇంకా అధికంగా వృద్ధిచేయుటకుగాను ఒక స్వాహిలీ భాషా బైబిలును అభ్యర్ధిస్తున్నాను. ప్రభువైన యేసు క్రీస్తు నామములో దీవించబడుదురు గాక. ఆమెన్.

మీ విశ్వాసపాత్రుడు,

పాస్టర్ జారెడ్ ఇసూచి ఎండేబెస్, కెన్యా



ఆన్‌లైన్‌లో అలామో మినిస్ట్రీస్

www.alamoministries.com

https://twitter.com/tonyalamominist

https://www.youtube.com/user/PastorTonyAlamo

https://www.facebook.com/pages/TONY-ALAMO-Christian-Ministries/729439147079523?fref=ts

# మృగము యొక్క ముద్రను అంగీకరించకండి

(3వ పేజీ నుండి)

బైబిల్ లోని దేవుని వాక్కుల చేత మీ హృదయాన్ని సిద్ధపరచుకోండి.[9] అంతేగాకుండా బాధపడుటకు మీఅంతటమీరే సిద్ధపాటు కలిగియుండుడి ఐతే దేవుని నుండి ఏమాత్రం తొలగిపోకుడి, అప్పుడు వాటినుండి తప్పుంచుకొను మార్గాన్ని దేవుడు మీకు తప్పక తెలియజేస్తాడు.[10] ఇప్పుడే సిద్ధపడండి. ఈ ప్రార్థన చేయుట ద్వారా మీ సిద్ధపాటును ప్రారంభించండి:

**నా ప్రభువా నా దేవా, పాపియైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[11] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[12] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[13] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[14] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[15] ప్రభువైన యేసూ, నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[16] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[17] ప్రభువైన యేసూ, మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[18] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[19] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[20] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[21]**

---

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[22] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి, అది ఏం చెప్తుందో అలాగు చేయుము.[23]

నీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. నీవుకూడ టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలవు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకోండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8–12).

---

**9** మత్తయి 4:4, యోహాను 8:31–32, 15:3–7, 17:17, అపొస్తలుల కార్యములు 20:32, రోమీయులకు 15:4, ఎఫెసీయులకు 5:26–27, కొలొస్సయులకు 1:23, 2 తిమోతి 2:15, 3:14–17, తీతు 1:9, హెబ్రీయులకు 2:1–3, యాకోబు 1:18–21 **10** 1 కొరింథీయులకు 10:13 **11** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10–12, 23 **12** మత్తయి సువార్త 26:63–64, 27:54, లూకా సువార్త 1:30–33, యోహాను సువార్త 9:35–37, రోమీయులకు 1:3–4 **13** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **14** కీర్తనలు 16:9–10, మత్తయి సువార్త 28:5–7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17–18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3–7 **15** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25–36, హెబ్రీయులకు 10:12–13 **16** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **17** ఎఫెసీయులకు 2:13–22, హెబ్రీయులకు 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **18** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలొస్సయులకు 1:14 **19** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37–40, రోమీయులకు 10:13 **20** హెబ్రీయులకు 11:6 **21** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **22** మత్తయి సువార్త 28:18–20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3–5 **23** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతి 2:15, 3:14–17, యాకోబు 1:22–25, ప్రకటన గ్రంథము 3:18

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • info@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో ఉన్న హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 లకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టర్ అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపో. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ ను పొందుపర్చండి:**

© Copyright June 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered June 2015

TELUGU—VOLUME 21500—*DO NOT TAKE THE MARK OF THE BEAST*